
## కుప్పంలో మహిళపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలకు సిఎం చంద్రబాబు ఆదేశం

**చిత్తూరు పెన్ పవర్ జూన్ 17 :** అప్పు తీర్చలేదని కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో మహిళపై దాడి చేసి, మహిళను చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించిన మునికన్నప్ప, అతని కుటుంబ సభ్యులుపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. కుప్పం నియోజకవర్గంలో జరిగిన ఘటనపై ఇప్పటికే జిల్లా ఎస్పీతో సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. నిందితుడిని ఇప్పటికే అరెస్టు చేశామని జిల్లా ఎస్పీ ముఖ్యమంత్రి తెలిపారు. మహిళను చెట్టుకు కట్టేసి హింసించిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సిఎం ఆదేశించారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా పోలీసులు చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారు. బాధిత కుటుంబానికి అండగా ఉండాలని జిల్లా అధికారులకు సిఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.




# పెన్ పవర్
## వై.ఎస్.ఆర్. కడప
## అన్నమయ్య జిల్లా


# 21న జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర జయప్రదం చేయండి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

**కడప, పెన్ పవర్ జూన్ 17 :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 21న జిల్లా వ్యాప్తంగా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి తగు కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సభా భవన్‌లో 11వ అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర మాసోత్సవాలలో భాగంగా ఈ నెల 21 న గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించు కొని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర మాసోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. ప్రతి పౌరుని ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగ విశిష్టతను ప్రజలకు చాటి చెప్పేందుకు ఈ కార్యక్రమాలను అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని నిర్వహించడం జరుగుతోందన్నారు.





జిల్లాలో యోగా మాసోత్సవాల్లో భాగంగా ఇది వరకే అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని, పర్యాటక కేంద్రాలైన ఒంటిమిట్ట,సిద్ధవటం శిల్పారామం లలో కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. ఈ నెల 18న గండి కోట పర్యాటక ప్రాంతంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 5 వేల నుండి 6 వేల మందితో యోగా నిర్వహించడం జరుగు తోందన్నారు. జిల్లా వ్యాప్తంగా 5,750 మంది యోగా శిక్షకుల ద్వారా ఇప్పటివరకు 5 లక్షల 60 వేల మందికి యోగపై శిక్షణ మరియు అవగాహన కల్పించడం తరువాయి 5లో..

## కుప్పం మహిళ శిరీషను ఫోన్‌లో పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటన, పిల్లల చదువుకు హామీ.
అన్ని విధాలా అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని సిఎం భరోసా



**కుప్పం/పెన్ పవర్/,జూన్ 17 :** చిత్తూరు జిల్లా ,కుప్పం మండలం, నారాయణపురం గ్రామంలో అప్పు తీర్చలేదని చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించిన ఘటనలో బాధితురాలు శిరీషతో సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఫోన్‌లో మాట్లాడి శిరీషను పరామర్శించి, ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎప్పుడైనా వారి నుంచి వేధింపులు ఎదురయ్యాయా అని అడిగారు. పలు సందర్భాల్లో తమను ఇబ్బందిపెట్టారని ఆమె చెప్పారు. ఈ ఘటనలో పిల్లలు, తాను భయపడుతున్నామని ముఖ్యమంత్రికి బాధితురాలు గోడు వెళ్లబోసుకుంది. ఇటువంటి ఘటన దురదృష్టకరమని, ఇలాంటి వాటిని సహించే ప్రసక్తే లేదని సిఎం స్పష్టం చేశారు. మానవత్వం లేకుండా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చానని సిఎం అన్నారు. శిరీష పిల్లలు ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. వారిని బాగా చదివించాలని సూచించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని, ధైర్యంగా ఉండాలని తరువాయి 4లో..

### రేణిగుంట విమానాశ్రయానికి
## శ్రీవేంకటేశ్వర అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరు మార్పు

### - టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు



**తిరుపతి పెన్ పవర్ జూన్ 17 :** తిరుపతిలోని రేణిగుంట విమానాశ్రయానికి శ్రీవేంకటేశ్వర అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరు మార్చడంతో పాటు, తిరుమలకు ఐకానిక్‌గా విమానాశ్రయానికి ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చేందుకు కేంద్ర విమానయానశాఖకు సిఫార్సు చేయనున్నట్లు టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు తెలియజేశారు. తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం టీటీడీ ధర్మ కర్తల మండలిలో తీసుకున్న నిర్ణయాలను ఆయన మీడియాకు వెల్లడించారు.

**సమావేశంలోని ముఖ్యాంశాలు :** ఇటీవల కర్ణాటక సీఎం, డిప్యూటీ సీఎంలను కలిసిన సందర్భంగా వారి అభ్యర్థన మేరకు బెంగుళూరులోని ప్రధాన ప్రాంతంలో శ్రీవారి ఆలయం నిర్మించాలని నిర్ణయం. ఇందుకు కావాల్సిన 47 ఎకరాల స్థలాన్ని కర్ణాటక ప్రభుత్వం కేటాయించగానే ఆలయం నిర్మించేందుకు చర్యలు. కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ హెచ్.డీ.కుమార స్వామి కేంద్ర ప్రభుత్వం నుండి టీటీడీకి 100 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించేందుకు ముందుకు రావడంతో త్వరలోనే బస్సులను తిరుమలకు తీసుకొచ్చేందుకు చర్యలు. కేంద్ర ప్రభుత్వం తిరుపతిలో ఏర్పాటు చేయనున్న సీఎస్ఐఆర్ ల్యాబ్ కు లీజు పద్ధతిలో టీటీడీ స్థలాన్ని కేటాయించాలని నిర్ణయం. తద్వారా టీటీడీ వినియోగించే నెయ్యి, నీరు, ఆహార పదార్థాల నాణ్యతను ఉచితంగా తనిఖీ చేసేందుకు తరువాయి 4లో..

## మామిడి రైతులు ఎవరు ఆందోళన చెందొద్దు

### - జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి, పెన్ పవర్ జూన్ 17 :** జిల్లాలోని తోతాపూరి మామిడి రైతులను రాష్ట్ర ప్రభుత్వము అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి తో కలిసి మామిడి సేకరణ పై మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. వాతావరణ పరిస్థితులు, రైతులు తీసుకున్న జాగ్రత్తలు వలన మామిడి దిగుబడి పెరిగిందని తెలిపారు. జనవరి నుంచి కూడా రైతులు మామిడి పండ్లు నాణ్యత క్వాలిటీ బాగుండాలని, మార్కెట్లో ఎక్కువ ధర రావాలనే ఉద్దేశంతో ఎరువులు వాడకం ప్రతిసారి రెండు మూడు సార్లు ఎరువులు వాడడం కంటే అదనంగా ఎక్కువ వాడడం జరిగిందని తెలిపారు. దీనివలన ఇన్పుట్ కాస్ట్ పెరగడం జరిగిందని తెలిపారు. గడిచిన రెండు మూడు సంవత్సరాల కంటే గుజ్జు పరిశ్రమ ఈ సంవత్సరం ఎగుమతి ఎక్కువ చేయడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు, యుక్రేయన్ యుద్ధం వలన



మామిడి పల్ప్ ఎగుమతి అనేది చాలావరకు తగ్గిందని అన్నారు. పక్క రాష్ట్రాలైనటువంటి తమిళనాడు కర్ణాటకలో క్రిష్ణగిరి మార్కెట్ నుంచి మార్కెట్ గుజ్జు పరిశ్రమల నుంచి పార్లే ,కోకోకోలా, పెప్సీ కంపెనీ వాళ్లు ఎక్కువగా కొనుగోలు చేశారని తెలిపారు. దాని కారణంగా గత రెండు సీజన్ లోను గుజ్జు నిల్వలు అలాగే ఉండిపోయాయని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయిలో ప్రజా ప్రతినిధులు అధికారులు గుజ్జు పరిశ్రమలు, రైతులు, రైతు సంఘాల నేతలతో సమావేశం నిర్వహించి సమస్యలు తరువాయి 4లో..

## కుప్పం ఘటనపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సీరియస్



**చిత్తూరు పెన్ పవర్ జూన్ 17 :** కుప్పం మండలం నారాయణపురం గ్రామంలో మహిళపై జరిగిన దారుణ దాడి ఘటనపై జిల్లా ఇంచార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఒక మహిళను చెట్టుకు కట్టేసి హింసించడం వంటి అమానుష చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టంగా చేశారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరుగేలా చూస్తాం. నిందితుడిని ఇప్పటికే అరెస్ట్ చేయడం జరిగింది. ఘటనపై జిల్లా ఎస్పీతో ఫోన్ మాట్లాడిన మంత్రి, ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచన.మహిళల భద్రత మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. జిల్లా అధికారులు, పోలీసు విభాగం వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి అండగా ఉండాలని, అవసరమైన సహాయక చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన డిఐపిఆర్ఓ/ఏడి పద్మజ



**వైయస్సార్ కడప పెన్, జూన్ 17:** జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డిఐపిఆర్ఓ) పద్మజ మంగళవారం ఉదయం క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. మూడు రోజుల క్రితమే వైయస్సార్ కడప జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారిగా ఆమె బాధ్యతలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు.

## ఎన్టిఆర్ వైద్య సేవల్లో నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు



### కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

**కడప, పెన్ పవర్ జూన్ 17 :** డా.ఎన్టిఆర్ వైద్య సేవల్లో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని.. నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హెచ్చరికలు జారీచేశారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధ్యక్షతన డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ విభాగం కింద కడప జిల్లా వ్యాప్తంగా 10 నెట్వర్క్ హాస్పిటల్స్ పైన 18 మంది పేషంట్లు ఐవిఆర్ ద్వారా అందించిన ఫిర్యాదుల మేరకు.. కమిటీ విచారణ చేపట్టడం జరిగింది. అందిన ఫిర్యాదులను పరిశీలించి నెట్వర్క్ హాస్పిటల్స్ హాస్పిటల్ వైద్యులు, యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. నిబంధనలు ఉల్లంఘించి డా.ఎన్టీఆర్ వైద్య సేవల్లో అదనపు వసూళ్లకు పాల్పడిన వారిపై పెనాల్టీ కూడా విధించడం జరిగింది. ఇలాంటి చర్యలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని, నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలతో పాటు వారి వైద్య వృత్తిని శాస్వితంగా రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎంహెచ్ఓ డా. నాగరాజు, డా. ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ డా.బాలాంజనేయులు, డిసిహెచ్ఎస్ డా. హిమదేవి, సంబంధిత వైద్య అధికారులు పాల్గొన్నారు.

## అతిసార సాధారణ జీర్ణ వ్యవస్థ సమస్య మాత్రమే



**సత్యవేడు/పెన్ పవర్/జూన్ 17 :** అతిసారం సాధారణ జీర్ణ వ్యవస్థకు సంబంధించిన సమస్య మాత్రమేనని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం దాసుకుప్పం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ హర్షవర్ధన్ చెప్పారు.మంగళవారం అతిసార వ్యాధి నియంత్రణ కార్యక్రమంపై గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ హర్షవర్ధన్ మాట్లాడుతూ ఇందులో ఒక వ్యక్తి సాధారణం కంటే ఎక్కువసార్లు,వదులుగా,నీళ్ళలాంటి మలం విసర్జన చేస్తానన్నారు.ముఖ్యంగా నీళ్ళలాంటి మలం,కడుపు నొప్పి,తిమ్మిరి,వాంతులు (కొన్నిసార్లు),నిర్జలీకరణ వంటివి అతిసార లక్షణాలని ఆయన వివరించారు.అతిసారం రావడానికి అనేక కారణాలు ఉందన్నారు.వీటిలో వైరల్,బాక్టీరియల్ ఇన్ఫెక్షన్లుతో పాటు కొన్ని ఆహారాలకు అలర్జీ ఉంటుందన్నారు. అతిసారం వచ్చినప్పుడు,ఎక్కువ నీళ్ళు తాగడం,ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణాలు తీసుకోవడం ద్వారా నిర్జలీకరణాన్ని నివారించుకోవచ్చును అన్నారు.ఈ నేపథ్యంలో జూన్ 16వ తేదీ నుంచి జూలై 31 వరకు స్టాప్ డయారియా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.ఇందులో ప్రధానంగా అతిసార వ్యాధి నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ ఎంపీహెచ్ఈవో సుబ్రహ్మణ్యం, సూపర్వైజర్ నాగజ్యోతి,స్టాఫ్ నర్స్ వనజ, ల్యాబ్ టెక్నీషియన్ మురళి,ఏఎన్ఎం ఝాన్సీ,ఆశా వర్కర్లు గౌరీ,మునికుమారి,లత తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**పాణ్యం/నంద్యాల , పెన్ పవర్ జూన్ 16 :** పాణ్యం మండలం సుగాలి మట్ట ఏపీ మోడల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మోడల్ పాఠశాలలోని విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ విద్యాభ్యాసం, పాఠశాలలోని సౌకర్యాలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి వసతి, అప్రోచ్ రోడ్డు సమస్యగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రయోగశాలలోని అన్ని పరికరాలు ఉన్నాయా లేదా సంబంధిత వివరాలపై ఆరా తీశారు. మోడల్ పాఠశాలతో పాటు చుట్టూ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలకు అవసరమైన త్రాగునీటి వసతి, సీసీ రోడ్డు తదితర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పదవ తరగతి గదిని పరిశీలిస్తూ విద్యార్థులతో ముచ్చటిస్తూ ఉపాధ్యాయురాలిగా మారి ఇంగ్లీష్ క్లాస్ తీసుకొని పాఠ్యాంశాలపై ఎలా ఆలోచించాలి, భవిష్యత్తులో పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి తదితర అంశాలపై విద్యార్థులకు ఉద్బోధించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తూ ఆహార పదార్థాలను పిల్లలకు తినిపించారు. వంటశాల, స్టోర్ రూంలో నిల్వ ఉన్న సరుకులు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహార పదార్థాలను అందించాలని సూచించారు. ఏపీ మోడల్ స్కూల్ ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్ ను, ఎంఈఓ ను కలెక్టర్ ఆదేశించారు.

## పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**పలమనేరు జూన్ 17,(పెన్ పవర్) :** పెన్షనర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నూతన సబ్ ట్రెజరీ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కిరణ్ కు మంగళవారం పెన్షనర్లు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గురురాజా రావు, పట్టణ నాయకులు గౌస్ మరియు కృష్ణమూర్తి ల ఆధ్వర్యంలో అధికారికి స్వాగతం పలికారు.ట్రెజరీ పరిధిలో సుమారు 1350మంది పెన్షనర్లు వున్నారని, అందుకు సంబంధించిన ప్రధాన సమస్యల పరిష్కారానికి వినతిపత్రం అందజేయడం జరిగిందని నాయకులు అన్నారు. సమస్యలలో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఫారం16,26ఏ ఇవ్వాలని,పెన్షనర్ల పేస్లిప్పులలో ఫ్యామిలీ పెన్షనర్ల పేరు,పుట్టిన తేదీ లేని వారి వివరాలు నమోదు చేయాలని, చనిపోయిన పెన్షనర్లకు చెల్లించవలసిన దహన సంస్కారాల సోమ్ము గత ఆరు నెలలుగా చెల్లించలేదని, ఈహెచ్ఎస్ పథకంలో భార్యాభర్తలు ఇద్దరి వద్ద సభ్యత్వం రికవరీ చేస్తున్నారని అది ఒకరికి మాత్రమే పరిమితి చేయాలని కోరారు. దీనిపై ఎస్టిఓ కిరణ్ స్పందిస్తూ.. వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సభ్యులు మోహన్,ఆంజప్ప, వీర భద్రగౌడు, మాలతి, గురుస్వామి నాయుడు, అక్బర్ భాష,మధు, జ్ఞానాళ్వర్, వినాయకం, నాగభూషణం, కేశవులు రెడ్డి, నిజాం సాహేబ్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఢీకొని ఆర్ఎంపీ వైద్యుడు అష్రఫ్ మృతి





**పలమనేరు జూన్ 17,(పెన్ పవర్) :** బస్సు ఢీకొని ఆర్ఎంపీ వైద్యుడు మృతి చెందాడు. గంగవరం మండలంలోని గండ్రాజుపల్లె పంచాయతీ ఆలకుప్పం నందు ప్రాక్టీసు చేస్తున్న ఆర్ఎంపి అష్రఫ్ బాషా సోమవారం రాత్రి తమపనులు ముగించుకొని సొంత గ్రామానికి చేరుకోవడానికి ద్విచక్ర వాహనంపై బయలుదేరి మామడుగు సమీపంలోకి వస్తుండగా బెంగళూరు నుండి వచ్చిన ఓ ప్రైవేటు బస్సు వెనుక వైపు నుండీ ఢీకొంది. ఈప్రమాదంలో అష్రఫ్ తలకు,చేతికి తీవ్రగాయాలయ్యాయి. గమనించిన స్థానికులు సహాయక చర్యలు చేపట్టేలోపే అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో పంచనామా నిమిత్తం పలమనేరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంపై గంగవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కాగా మృతునికి భార్య, కుమారుడు ఉన్నట్లు తెలుస్తోంది. మంగళవారం ఆర్ఎంపీ మృతికి పలువురు అభిమానులు నివాళులు అర్పించారు.

## సూళ్లూరుపేట తహసీల్దార్‌గా పెళ్లూరు గోపినాధ్ రెడ్డి



**సూళ్లూరుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 17 :** సూళ్లూరుపేట మండల తహసిల్దారుగా పెళ్లూరు గోపీనాథ్ రెడ్డి నియమితులయ్యారు. నాయుడుపేట సివిల్ సప్లై డ్యూటీ గా పని చేస్తున్న ఆయనను సూళ్లూరుపేట తాసిల్దారుగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా సూళ్లూరుపేట తాసిల్దార్ గా పనిచేస్తున్న నరసింహారావు వెంకటగిరికి బదిలీ అయ్యారు.

## పాలస్తీనాపై దాడులను ఖండించిన వామపక్ష నాయకులు




**శ్రీ కాళహస్తి :పెన్ పవర్ ప్రతినిధి జూన్ 17 :** ఇజ్రాయిల్ దాడులను వామపక్ష నాయకులు ఖండించారు. శ్రీకాళహస్తి ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ వద్ద నిరసన తెలిపారు. 'పాలస్తీనాపై దాడులు ఆపాలి. యుద్ధాన్ని అమెరికా ఆపాలని' నినాదాలు చేశారు. అమెరికా ప్రోద్బలంతో ఇజ్రాయిల్ ఈ ఘాతుకానికి పాల్పడుతోందని వామపక్ష నాయకులు ఆరోపించారు. 22 నెలలుగా పాలస్తీనాపై ఇజ్రాయిల్ ఏకపక్ష దాడులు చేస్తోందని.. దీంతో 55వేల మంది చనిపోయారన్నారు.

## ఏడాది కాలంలో 4 పంచాయతీల్లో రూ.10 కోట్లతో అభివృద్ధి

### మరో రూ.28 కోట్లతో ప్రతిపాదనలు

**అనంతపురం, పెన్ పవర్ జూన్ 17 :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని 4 పంచాయతీల్లో పది కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మంగళవారం అనంతపురం ఎంపీడీఓ కార్యాలయంలో రూరల్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించగా, ఇందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నాలుగు పంచాయతీల పరిధిలో నెలకొన్న సమస్యలు, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే 10 కోట్ల రూపాయలతో నాలుగు పంచాయతీల్లో సీసీ రోడ్లు వేసినట్లు తెలిపారు. మరో ఆరు కోట్ల రూపాయల పనులు ప్రతిపాదనలు పంపించామన్నారు. రోడ్లు, డ్రైనేజీలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు 22 కోట్ల రూపాయలతో పనులు అంచనాలు వేస్తున్నామని చెప్పారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో లక్ష మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అందుకనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. ఇంటింటికి మంచినీటి కొళాయి ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పంచాయతీ పరిధిలోని పాఠశాలలను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతంలో కంటే భిన్నంగా ఇప్పుడు మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు వివరించారు. నాలుగు పంచాయతీల పరిధిలో ఎలాంటి సమస్య ఉన్నా.. తన దృష్టికి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు తీసుకురావచ్చని దానిపై వెంటనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# టోకెన్ పద్ధతిని ప్రవేశపెట్టండి

### మామిడిపండ్ల గుజ్జు తయారీ పరిశ్రమల యజమానులకు జిల్లా కలెక్టర్ సూచన



**రేణిగుంట, జూన్ 17 :** మామిడిపండ్ల గుజ్జు తయారీ పరిశ్రమల వద్ద టోకెన్ పద్ధతిని ప్రవేశపెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ పరిశ్రమల యజమానులకు సూచించారు. మంగళ వారం రేణిగుంట మండలం, ఎస్ఎన్ పురం గ్రామంలోని శ్రీ వర్ష ఫుడ్ ప్రాడక్ట్ ఇండియా లిమిటెడ్ కు చెందిన మామిడి పండ్ల గుజ్జు తయారీ పరిశ్రమ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా తోతాపురి మామిడకాయలను తీసుకువచ్చిన రైతులకు ముందు వచ్చిన రైతులకు ముందుగా టోకెన్ జారీ చేసే పద్ధతిని ప్రవేశపెట్టాలని సూచించారు.ముందుగా ఒక ట్రాక్టర్ మామిడికాయలను ఎంత బరువు ఉంటుందో పరిశ్రమలోని వే బ్రిడ్జి వద్ద బరువును పరిశీలించారు. రైతులు తీసుకువచ్చే మామిడి కాయలను నమోదు చేసే ప్రక్రియను సంబంధిత ఉద్యానవన శాఖ అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ముందుగా మామిడికాయలతో నిండి ఉన్న ట్రాక్టర్ ను బరువు వేయడం జరుగుతుందని,ఆ కాయలు అన్లోడ్ చేసిన తర్వాత ఖాళీ ట్రాక్టర్ బరువును తూచి ఖాళీ బరువును తీసివేసి మిగిలిన బరువును నమోదు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం పరిశ్రమలో మామిడికాయలను నిల్వ ఉంచిన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీ వర్ష ఫుడ్ ప్రోడక్ట్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ విశ్వనాథ నాయుడు తమ యూనిట్లో 250 నుండి 300 టన్నులవరకు నిల్వ ఉంచుకొనే సామర్థ్యం ఉందని తెలిపారు. ప్రస్తుతం 15 రైపనింగ్ చాంబర్స్ లో పూర్తిస్థాయిలో మామిడికాయలు నిల్వలు ఉన్నాయన్నారు. అందుకనే తాము ఇంకా రైతుల వద్ద నుంచి మామిడి కాయలను అన్లోడ్ చేయలేదన్నారు. అనంతరం మామిడి పండ్లను శుద్ధి చేసే తీరును అక్కడి నుండి వాటిని గుజ్జుగా తయారు చేసే విధానాన్ని ఆ పరిశ్రమ డైరెక్టర్లు విశ్వాస్, వర్షలు జిల్లా కలెక్టర్ వివరించారు. ఆ యూనిట్ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడే ఉన్న మామిడి కాయలను తీసుకువచ్చిన రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. తమ తోతాపురి మామిడికాయలను పూర్తి కాపు అయ్యేంతవరకు స్థానిక మామిడి పండ్ల గుజ్జు తయారీ పరిశ్రమలు కేంద్రాలు రైతుల నుండి మామిడికాయలను తీసుకుంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మామిడిపళ్ళ గుజ్జు తయారి పరిశ్రమ యజమానులకు కేజీకి 8/- రూపాయలు చొప్పున రైతులకు అందించాలని సూచించిందని, అదే సమయంలో ప్రభుత్వం నుంచి రైతులకు ఒక కేజీకి నాలుగు రూపాయల చొప్పున సబ్సిడీని కూడా ప్రభుత్వం రైతులకు అందిస్తుందన్నారు. జిల్లాలోని తోతాపురి మామిడికాయల రైతులను ఆదుకునేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రతి పరిశ్రమ వద్ద ఉద్యానవన శాఖ అధికారులను,రెవెన్యూ అధికారులను ఏర్పాటు చేశామని, వారు



రైతులు మామిడి పండ్ల పరిశ్రమల గుజ్జు తయారీ కేంద్రాల వద్దకు తీసుకువచ్చే మామిడికాయల టన్నులను నమోదు చేసుకోవడం జరుగుతోందన్నారు. ఆమేరకు ప్రభుత్వం అందించే సబ్సిడీని రైతుల ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు రైతులు తీసుకొని వచ్చే మామిడికాయల వివరాలను కంప్యూటరీకరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముందుగా స్థానిక రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత పల్ప్ యూనిట్ల యజమానులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీడీ సతీష్, మార్కెటింగ్ ఎడి సురేంద్రబాబు,స్థానిక తహసిల్దార్ సురేష్ బాబు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయాలి

### - కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



**వైయస్సార్ కడప పెన్ పవర్,జూన్ 17 :** జిల్లాలో పెండింగ్ లోవున్న అన్ని రకాల నిర్మాణ పనులను..త్వరితగతిన పూర్తి చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అన్ని శాఖల ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో.. డిఎంఎఫ్ (డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్) ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి నిర్మాణ పనుల పురోగతిపై.. ఆయా శాఖల ఇంజనీరింగ్,వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా అభివృద్ధిలో భాగంగా.. జిల్లా మినరల్ ఫండ్ ద్వారా నిర్మిస్తున్న వివిధ రకాల పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో చేపట్టిన అన్ని రకాల నిర్మణాలను నాణ్యతలో రాజీ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల సమన్వయ సహకారంతో.. ఆయా నియోజకవర్గాల్లో నిర్వహిస్తున్న అన్ని రకాల పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆకాంక్ష జిల్లాల అభివృద్ధిలో భాగంగా.. పంచా యతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్, గనులు భూగర్భ శాఖల పరిధిలో పురోగతిలో ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి వినియోగం లోకి తీసుకొని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపివో హాజరతయ్యా, డిఆర్డిఏ పిడి రాజ్యలక్ష్మి,ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. ఏడుకొండలు,పీఆర్ ఎస్ఈ శ్రీనివాసులు రెడ్డి,గనులు భూగర్భ శాఖ డిడి వెంకట సాయి, హౌసింగ్ పీడీ రాజా రత్నం, తదితరులు పాల్గొన్నారు.



## మామిడి రైతులు ఎవరు ఆందోళన చెందొద్దు



**(3వ పేజీ తరువాయి)** తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. మామిడి గుజ్జు పరిశ్రమలు తీసుకున్న లోన్లకు సంబంధించిన వడ్డీల విషయంలో ప్రత్యేక కార్యాచరణం చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులు ఎక్కడ కూడా నష్టపోకుండా రైతులకు న్యాయం జరిగేలా మద్దతు ధర కిలోకి 12 రూపాయల కొనుగోలుతో తోతాపూరిని కొనుగోలు చేయలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రాసెసింగ్ యూనిట్ వారు రైతులకు చెల్లించాల్సిన ధర 8 రూపాయలు, మరియు 4 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రైతులకు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఎక్కడ కూడా నష్టపోకుండా ప్రతి రైతు చివరి పంట వరకు అందరినీ ప్రభుత్వము ఆదుకుంటుందని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కూడా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ని రైతులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేయడం జరిగిందని ఎక్కడ కూడా ప్రాసెస్ యూనిట్ వారు రైతులను ఇబ్బంది పెట్టడం జరగకూడదని వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గడిచిన వారం నుంచి తిరుపతి జిల్లాలో రోజుకు 2 వేల మెట్రిక్ టన్నులు మనం రీచ్ అవుతున్నాము అని ఈరోజుతో కలిపి 16 వేల మెట్రిక్ టన్నులు ప్రోసెస్ చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 27 కలెక్షన్ల ర్యాంపులు మరియు రెండు వ్యవసాయం మార్కెట్ యార్డులు సేకరణలో ఉన్నాయని తెలిపారు. ప్రతి ప్రాసెసింగ్ యూనిట్ ర్యాంప్ మార్కెట్ యార్డ్ వద్ద సేకరణ పర్యవేక్షించడానికి సంబంధిత అధికారులు ఉన్నారని తెలిపారు. రైతులు ఎలాంటి తొందరపాటు లేకుండా పంట కోత కోయవద్దని అలాగే మామిడి పక్వానికి వచ్చిన తరువాత కోయాలని తెలిపారు. చివరి కేజీ వరకు ప్రభుత్వము ప్రతి రైతుకి నాలుగు రూపాయల సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రైతులు మండీలు, ట్రేడర్స్ గుజ్జు పరిశ్రమల దగ్గరికి తొందరపడి వెళ్ళవద్దని దిగుబడు రాకముందే కోతకోయొద్దని తెలిపారు. జిల్లాలోని మామిడి రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్న క్రింది హెల్ప్ లైన్ కు కాల్ చేసి తెలుసుకోవలసిందిగా జిల్లా కలెక్టర్ తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్. 0877 2236007. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద్, ఉద్యన శాఖ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## తిరుమలలో పర్యటించిన ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా.నూకసాని బాలాజీ




**తిరుమల పెన్ పవర్ జూన్ 17 :** ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ ఈరోజు తిరుమలలో పర్యటించి పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఉన్న బాలాజీ రెస్టారెంట్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం గమనించి, సంబంధిత అధికారులను వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులు మరియు పర్యాటకులకు శుభ్రమైన వాతావరణం కల్పించడం శాఖ ప్రథమ బాధ్యత అని తెలిపారు.రెస్టారెంట్‌ను వచ్చే నెలాఖరులోపు పూర్తిగా పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచిస్తూ, తిరుమలకు ఇది ఒక ప్రత్యేక ఆకర్షణగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకా విభిన్న అంశాలపై ఆయన దృష్టి సారించారు. రెస్టారెంట్ శాశ్వత నిర్వహణ, ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటించటం, వినియోగదారులకు మెరుగైన సేవల కల్పన, స్థానిక వంటకాలకు మరియు సాంప్రదాయ వంటకాలకు ప్రోత్సాహం కల్పించడం, దక్షిణ భారతీయ వంటకాలతో పాటు ఉత్తర భారతీయ వంటకాలను కూడా మెనూలో చేర్చడం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, దేశ ప్రధాని అత్యంత అపురూపమైనదిగా భావిస్తూ ప్రచారం కల్పిస్తున్న మన ఆంధ్ర అరకు కాఫీని వెంటనే ఇక్కడి రెస్టారెంట్లలో అందుబాటులోకి తేవాలని సూచించారు. అరకు కాఫీ విశిష్టతను పర్యాటకులకు వివరించేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

**ఇతర సూచనలు :** పర్యాటక శాఖ హొటళ్లు, రిసార్టుకు సంబంధించి రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు మరియు ఇతర ప్రజలు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో ప్రోమోషన్ డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయడం, రెస్టారెంట్ పరిసరాల్లో పార్కింగ్ సదుపాయాలు, వేస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ వంటి మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు, స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు వినూత్న ప్రణాళికల రూపకల్పన, పర్యాటక అభివృద్ధికి మౌలిక వసతుల నాణ్యత, పరిశుభ్రత కీలకమైన అంశాలని ఆయన స్పష్టం చేశారు. తిరుమల పర్యటన భక్తులకు ఒక మంచి అనుభవంగా మిగలాలని పేర్కొన్నారు. రెండు వారాల్లో తిరిగి ఆకస్మిక తనిఖీ చేసి అభివృద్ధి స్థాయిని సమీక్షిస్తానని, శుభ్రత మరియు నాణ్యత ప్రమాణాల్లో నిర్లక్ష్యం ఉంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో చైర్మన్ వెంట పర్యాటక అభివృద్ధి సంస్థ అధికారులు, స్థానిక సిబ్బంది, బాలాజీ రెస్టారెంట్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## 5 సం.లు,15 సం.లు వయసు దాటిన విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ : కలెక్టర్ రాజకుమారి గణియా




**నంద్యాల, పెన్ పవర్ జూన్, 17 :** ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ కు సంబంధించి 5 సం.లు, 15 సం.లు దాటిన పిల్లలు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిఎల్ఎఎంసి (జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎల్డిఓ శివారెడ్డి, జిఎస్డబ్ల్యూఎస్ సమన్వయకర్త ఖాదర్, ఆధార్ రీజినల్ కార్యాలయ సిబ్బంది దామోదర్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, డిఈఓ జనార్ధన్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి లీలావతి, డిఎంహెచ్ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఆధార్ ఉన్న చిన్నారులు తప్పనిసరిగా రెండు సార్లు (5సం.ల నుండి 7సం.లు, 15సం.లు నుండి 17 సం.లు మధ్యలో) ఉన్న వారు తప్పనిసరిగా ఆధార్ అప్డేట్ చేయాలన్నారు. 5 సం.లు, 15 సం.లు దాటిన చిన్నారులు ప్రతి ఒక్కరూ ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరి చేసుకోవాలన్నారు. అందుకు 5సం.లు, 15సం.ల వయస్సు వారు ఉచితంగా బయోమెట్రిక్ అప్డేట్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పోటీ పరీక్షలు వ్రాసే అవకాశం వున్న నేపథ్యంలో తప్పనిసరిగా ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని డిఈఓను కలెక్టర్ ఆదేశించారు. 7 సం. లు, 17 సం. లు దాటిన చిన్నారులు/విద్యార్థులు వంద రూపాయల రుసుం చెల్లించి ఆధార్ అప్డేట్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ఆధార్ సెంటరు ఏర్పాటు చేయడానికి గాను అవసరమైన శిక్షణను ఎస్వీఆర్ ఇంజనీరింగ్ లో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పోస్టల్ అధికారులను ఆదేశించారు. అప్పుడే పుట్టిన నవజాత శిశువులు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన వెంటనే తాత్కాలిక జనన ధృవీకరణ పత్రం అందజేసేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో చంటి పిల్లలు (0-5సం.లకు) సంబంధించిన వివరాల్లో వ్యత్యాసాలు లేకుండా చూడాలని సంబధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆధార్ కేంద్రాల నిర్వహణ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఎల్డిఎంను కలెక్టర్ ఆదేశించారు.

## రేణిగుంట విమానాశ్రయానికి శ్రీవేంకటేశ్వర అంతర్జాతీయ విమానాశ్రయంగా పేరు మార్పు

**(3వ పేజీ తరువాయి)** అవకాశం. న్యూఢిల్లీలోని ప్రతిష్టాత్మక టీటీడీ కళాశాలను ఆధునీకరించాలని నిర్ణయం. టీటీడీలోని లెక్చరర్ పోస్టుల భర్తీని నిలిపివేయాలని ఏపీపీఎస్సీకి సిఫార్సు. ఇప్పటికే పని చేస్తున్న 200 మంది కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు త్రిసభ్య కమిటీ ఏర్పాటు. సమరసతా సేవా ఫౌండేషన్ సహకారంతో ప్రస్తుతం నిర్వహిస్తున్న అర్చకుల శిక్షణా కార్యక్రమంతో పాటు వివిధ వ్రతాలు, పూజా విధానాలలో కూడా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం. విద్యార్థుల్లో హైందవ సనాతన ధర్మం నేర్పిన మానవీయ విలువలను, వ్యక్తిత్వ వికాస కార్యక్రమాల్లో శిక్షణ ఇవ్వడానికి సద్గమయ కార్యక్రమాన్ని టీటీడీకి చెందిన ఏడు పాఠశాలల్లోని దాదాపు 1600 మంది విద్యార్థులకు డే స్కాలర్ విధానంలో శిక్షణ. టీటీడీ విద్యా సంస్థల్లోని విద్యార్థులకు హిందూ సనాతన ధార్మిక విలువలతో పాటు తెలుగు సాంస్కృతిక వైభవంలో శిక్షణ ఇవ్వడంలో భాగంగా మన వారసత్వం అనే కార్యక్రమాన్ని ప్రారంభించాలని నిర్ణయం. వరలక్ష్మీ వ్రతం పర్వదినాన తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో సౌభాగ్యం పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయం. అదేవిధంగా అక్షర గోవిందం, హరికథా వైభవం, భగవద్గీత అనుష్టాన బోధన, భజే శ్రీనివాసం, వన-నిధి, గిరి జనార్దనం, సన్మార్గం వంటి కార్యక్రమాలను నిర్వహించి జన బాహుళ్యంలోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు చర్యలు. జూన్ 21 న యోగ దినోత్సవం సందర్భంగా టీటీడీ పరిపాలన భవనం గ్రౌండ్ నందు కార్యక్రమం. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పనబాక లక్ష్మి, తమ్మిశెట్టి జానకీ దేవి, నరేష్, సదాశివరావు, శాంతా రామ్, రామ్మూర్తి, దివాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## కుప్పం మహిళ శిరీషను ఫోన్‌లో పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**(3వ పేజీ తరువాయి)** భరోసానిచ్చారు. అప్పుల బాధ, ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలను చదివించుకోవడానికి ఇబ్బంది పడుతున్న శిరీష పరిస్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి అప్పటికప్పుడు ఆమెకు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ముగ్గురు పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని శిరీషకు ఫోన్‌లో సిఎం హామీ ఇచ్చారు. ఘటన, తదనంతర పరిణామాలపై తనకు నివేదిక ఇవ్వాలని, బాధిత కుటుంబానికి అందుబాటులో ఉండి అవసరమైన సాయం పూర్తిగా అందేలా చూడాలని సియం అధికారులను ఆదేశించారు.

## 21న జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర జయప్రదం చేయండి

(3వ పేజీ తరువాయి) జరిగిందనన్నారు. జిల్లాలో ఇప్పటివరకు అన్ని వర్గాల ప్రజల నుండి యోగ పై ఆసక్తి ఉన్నవారు దాదాపు తొమ్మిది లక్షల మంది వరకు వారి వారి పేర్లను యోగాంధ్ర యాప్ లో నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రపంచ యోగా దినోత్సవంలో భాగంగా జూన్ 21వ తేదీన.. విశాఖపట్నంలో జరిగే యోగా కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్రమోడీ, మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వారు పాల్గొననున్నారన్నారు. జిల్లా లో ఈనెల 21న గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగే యోగాంధ్ర కార్యక్రమాలను ఉదయం ఏడు గంటలకల్లా కచ్చితంగా ప్రారంభించి 8 గంటలలోపు పూర్తి చేయాలన్నారు. ఇందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు యోగ విశిష్టతను వివరించే యోగా గురువులచే పలు రకాల ప్రసంగాలు తదితర కార్యక్రమాలను ఉదయం 8 గంటల లోపే పూర్తి చేయాలన్నారు. ప్రతి పౌరుడు వారి ఆరోగ్య సంరక్షణకు వారి కుటుంబంతో సహా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం తో పాటు స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ట్రేడ్ అసోసియేషన్లు భాగస్వామ్యంఅయ్యేలా ప్రతి ఒక్కరిని ప్రోత్సహించాలన్నారు. ఈ యోగా మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించే యోగా కార్యక్రమాల్లో కార్యక్రమాల్లో అన్ని మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రత్యేకించి వైద్యశాఖ నుండి వైద్యుల నుండి ఏఎన్ఎంల వరకు అలాగే ఐసిడిఎస్, డిఆర్డీఏ, మెప్మా, శాఖల వారీగా వారి పరిధిలో ఉన్న వారితో యోగా కార్యక్రమంలో భాగ స్వాములు కావాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థులతో పాటు వారి సిబ్బంది కూడా యోగ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా నిర్వహిస్తున్న యోగా కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన పెంచే దిశగా మీడియా విస్తృత ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర్ నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తహసీల్దార్లు, ఎంపీడీఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళలను వ్యాపారవేత్తలుగా, ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటు

### ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించండి
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ జూన్, 17 :** మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది వారి ఆర్థిక స్వలంబనకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మెప్మా పిడి, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమీషనర్లు, మెప్మా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మెప్మా ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక లక్ష్యం 221 యూనిట్ల నెలకొల్పనకు మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నంద్యాల మున్సిపాలిటీలో 111, ఆళ్లగడ్డలో 24, ఆత్మకూరులో 19, బేతంచెర్లలో 17, డోన్ లో 26, నందికొట్కూరులో 24 యూనిట్లను స్థాపించి మహిళల జీవనోపాధి, ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటును అందించి ప్రోత్సహించాలని కలెక్టర్ మున్సిపల్ కమీషనర్లు, మెప్మా అధికారులను ఆదేశించారు. అలాగే ఓఎన్డిసి సైట్ లో స్వయం సహాయక సంఘాల మహిళలు విక్రయించే ఉత్పత్తులను పెద్ద ఎత్తున ప్రోత్సాహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు రుణాలు అందించడంలో కూడ ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు.

## ఆధార్ కార్డు లేని దిక్కులేని అనాధల పిల్లల కొరకు స్పెషల్ డ్రైవ్



**కర్నూలు పెన్ పవర్ జూన్ 17 :** జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి గారైన బి. లీలా వెంకట శేషాద్రి ఆదేశాల మేరకు మంగళవారం నాడు సాథి కమిటీ మెంబర్స్ కర్నూలు వెంకటరమణ కాలనీ పంప్ హౌస్ ఎదురుగా గల ఇందిరానగర్ నందు నిర్వహించిన తనిఖీలలో 22 మంది ఆధార్ కార్డు లేని పిల్లలను గుర్తించడం జరిగింది. వీరందరినీ సాథి కమిటీ వారు కర్నూల్ న్యాయ సేవా సదన్ నందు సాథి కమిటీ చైర్మన్ అయిన లీలా వెంకట శేషాద్రి ముందు హాజరు పరిచారు జడ్జిగారు వీరిలో ఒకటి నుంచి ఐదు సంవత్సరాలు గల ఆడ పిల్లలందరిని వారి చదువు కొరకు మరియు వారి ఉజ్వల భవిష్యత్తు కొరకు పెద్దపాడు నందుగల బాలసదన్ లో మరియు మగ పిల్లలను పుల్లారెడ్డి కాలేజీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న విజ్ఞాన పీఠంలో వారందరినీ చేర్పిస్తారని వారితో చెప్పడం జరిగింది వారికి మెరుగైన విద్య అందించడంతో పాటు వారికందరికీ ఆధార్ కార్డులు



ఇప్పించే ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం జడ్జి గారు మాట్లడుతూ గౌరవనీయులైన జాతీయ న్యాయ సేవల అథారిటీ 13-05-2025న సాథి ప్రచార పత్రాన్ని "సర్వే ఫర్ ఆధార్ అండ్ యాక్సెస్ టు ట్రాకింగ్&హోలిస్టిక్ ఇంక్లూజన్"ను ప్రారంభించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న దిక్కులేని/అనాథ పిల్లలను గుర్తించడం మరియు మద్దతు ఇవ్వడం ఈ ప్రచారం యొక్క ప్రధాన లక్ష్యం, ఆధార్ నమోదు, చట్టపరమైన సహాయం మరియు సంక్షేమ పథకాలకు అనుసంధానం చేయడం ద్వారా ఏ బిడ్డకు చట్టపరమైన గుర్తింపు లేదా హక్కులు మరియు హక్కులను పొందే అవకాశం లేకుండా ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మల డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద మొదలగువారు పాల్గొన్నారు.

### మామిడికాయలు పక్వానికి వచ్చాకే
## గుజ్జు తయారీ పరిశ్రమల వద్దకు తీసుకురావాలి



**- జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంకటేశ్వర్**

**నారాయణవనం, పెన్ పవర్ జూన్ 17 :** మామిడికాయలు పక్వానికి వచ్చాకే గుజ్జు తయారీ పరిశ్రమల వద్దకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్.వెంకటేశ్వర్ రైతులకు సూచించారు. మంగళ వారం మధ్యాహ్నం కె.వి.బి.పురం మండల కేంద్రంలోని శ్రీ దేవరాజ ఆగ్రో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్,నారాయణవనం లోని టాసా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ,పుత్తూరు మండలం, పరమేశ్వర మంగళం లోని లియోన్ ఫుడ్ ప్రోడక్ట్స్ లకు చెందిన మామిడి పండ్ల గుజ్జు తయారీ పరిశ్రమ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పరిశ్రమల కేంద్రాల వద్ద తోతాపురి మామిడికాయలు తీసుకుని వచ్చి వేచి ఉన్న రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,తోతాపురిమామిడికాయలు పక్వానికి వచ్చాకే గుజ్జు తయారీ పరిశ్రమల వద్దకు తీసుకురావాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గుజ్జు పరిశ్రమ తయారీ దారులు ఇచ్చే ధరలతోపాటు ఒక కేజీకి నాలుగు రూపాయల చొప్పున సబ్సిడీని కూడా ప్రభుత్వం రైతులకు అందిస్తుందన్నారు.

ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని రైతుల ఖాతాలో నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే పరిశ్రమల యాజమాన్యం సైతం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతులు తీసుకువచ్చిన తోతాపూరి మామిడి కాయలను ముందుగా తీసుకు వచ్చిన వారికి ముందుగా టోకెన్లు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులు పండించిన మామిడికాయలను పూర్తిగా మామిడి గుజ్జు తయారు చేసే పరిశ్రమలు రైతుల నుండి తీసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రతి పరిశ్రమ వద్ద ఉద్యానవన శాఖ అధికారులను, రెవెన్యూ అధికారులను షిఫ్టుల వారీగా పర్యవేక్షించేలా ఆదేశాలు జారీ చేశామన్నారు.అలాగే పండ్ల పరిశ్రమల వద్ద రైతులు తీసుకువచ్చిన కాయలకు పూర్తిస్థాయి భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. కొన్ని పరిశ్రమల యాజమాన్యాలు తమ వద్ద సరుకును తీసుకుంటున్నారని, కానీ వారు కేజీకి ఇచ్చే ధరను తెలపడం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంలో ప్రతి కేజీకి ?8 రూపాయలు చొప్పున ధరను చెల్లించాలని రాష్ట్రప్రభుత్వం మామిడిపండ్ల గుజ్జు తయారీ పరిశ్రమ దారులకు తెలియజేసిందని అయితే వారు ప్రస్తుతం ప్రతి కేజీకి ?6 రూపాయలు చొప్పున ఇస్తున్నారని మరి కొన్ని రోజులలో ప్రభుత్వం చెప్పే ధరకు వారు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.మామిడిపండ్ల గుజ్జు తయారీ పరిశ్రమ దారులవద్ద గత సంవత్సరంలో సేకరించిన మామిడి పండ్ల గుజ్జు నిల్వలు అలానే ఉన్నాయని,అయితే రైతుల ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత పరిశ్రమ యాజమాన్యాలతో మాట్లాడి రైతుల నుండి మామిడికాయలు సేకరించేలా వారిని ఒప్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో కేవీబి పురం ఎంపీడీవో మాలతి, డిటి వసంత రాజ్,ఆర్.ఐ కరుణాకర్, విఆర్వోలు గురు ప్రసాద్, లోకేశ్వరమ్మ,చెంగల్ రాయులు నారాయణవనం మండల ఎంపీడీవో అరుణ,తహసిల్దార్ జయ రాములు, అగ్రికల్చర్ అధికారి శోభారాణి,విఎఏ విష్ణు ప్రియ, విహెచ్ఎ మోహన్ రాజ్,విఆర్వోలు ఓంకార్, పురుషోత్తం, పుత్తూరు ఎంపీడీవో కే. రమేష్,తహసిల్దార్ వెంకటేశ్వర్లు, హార్టికల్చర్ అధికారి సౌజన్య, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సంక్షేమం,అభివృద్ధి నిల్.. డైవర్షన్ పాలిటిక్స్ ఫుల్..

**- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య**





**నాయుడుపేట, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 16 :** కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం అభివృద్ధి నిల్, డైవర్షన్ పాలిటిక్స్ ఫుల్లు అని సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. సోమవారం నాయుడుపేట పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అమలకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీ ప్రజలను వెన్నుపోటు పొడిచి ఏడాది పూర్తయిందన్నారు. ఓటమి ప్రభుత్వ ఏడాదిపాలన వైఫల్యాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూపొందించిన వెన్నుపోటు పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు. 2019 ఎన్నికల్లో తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి జగన్ అంటే నమ్మకం అనే భరోసా కలిగించారని తెలియజేశారు. సూపర్ సిక్స్ పథకాల్లో పింఛన్ పంపిణీ తప్ప ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయలేని చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఐదేళ్ల తమ పాలనలో రాజకీయాలకు అతీతంగా అవినీతికి చోటు లేకుండా వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ 2.81 కోట్ల రూపాయలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించారని తెలియజేశారు. ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ ప్రజల సమస్యలపై గళం ఎత్తుతున్న వైసిపి నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.


ప్రతిపక్షంలో ఉన్న అతామ ప్రజల పక్షంగానే పనిచేస్తామని తెలియజేశారు. ఏడాది కూటమి పాలన విధ్వంశాలను ప్రజలకు తెలియజేయడం కోసం వెన్నుపోటు పుస్తకాన్ని విడుదల చేశామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలో గుణపాఠం చెప్పి తీరుతారని ఆయన తెలియజేశారు. రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తుంది అన్నారు. రాష్ట్ర ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అందించిన బంగారు భవిష్యత్తును గుర్తు చేసుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి,వైసీపీ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి,నాయుడుపేట మండలం వైసిపి అధ్యక్షులు ఒట్టూరు కిషోర్ యాదవ్,నాయుడుపేట పట్టణ పార్టీ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, నాయుడుపేట ఎంపిపి కురుగొండ ధనలక్ష్మి, సూళ్లూరుపేట ఎంపీపీ అనిల్ రెడ్డి, పెళ్లకూరు ఎంపీపీ శేఖర్ రెడ్డి, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, వైసీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కట్టా భవాని శంకర్ రెడ్డి,సూళ్లూరుపేట నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్.షబ్బీర్,వైసీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ఈదా రత్న శ్రీ,మున్సిపల్ కౌన్సిలర్లు దారా రవి,పాలేటి నాగార్జున,దువ్వూరు లక్ష్మీనారాయణ రెడ్డి,కావేరి పాకం అశోక్ కుమార్, సరిత,కో ఆప్షన్ సభ్యులు చదలవాడ కుమార్,వైసీపీ నాయకులు మద్దాలి సోమశేఖర్ రెడ్డి, పాదర్తి హరినాథ రెడ్డి, గంధవల్లి సిద్దయ్య, షేక్ రహంతుల్లా, పేర్నాటి రాహుల్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

### వైభవంగా శ్రీ సుందరరాజస్వామివారి
## అవతార మహోత్సవాలు ప్రారంభం





**తిరుపతి పెన్ పవర్ జూన్ 17 :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ సుందరరాజ స్వామి వారి అవతార మహోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మధ్యాహ్నం శ్రీ కృష్ణస్వామివారి ముఖ మండపంలో శ్రీ సుందరరాజ స్వామివారికి వైభవంగా అభిషేకం







చేశారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనాలతో వేడుకగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణస్వామివారి ముఖమండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి స్వామివారు పెద్దశేష వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. కాగా శుక్రవారం రాత్రి స్వామివారు హనుమంత వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిస్తారు.

**చారిత్రక ప్రాశస్త్యం :** శ్రీసుందరరాజస్వామివారి అవతార మహోత్సవాల పురాణ నేపథ్యాన్ని పరిశీలిస్తే చాలా సంవత్సరాల క్రితం ముష్కరులు మధురైలో ఉన్న అళగిరి పెరుమాళ్ కోయిల్‌ను కూల్చేందుకు ప్రయత్నించారట. ఆ సమయంలో అక్కడున్న అర్చక స్వాములు శ్రీ సుందరరాజస్వామివారి ఉత్సవమూర్తులను తిరుచానూరుకు తీసుకొచ్చారని ప్రచారంలో ఉంది. దానికి తగ్గట్టుగానే స్వామివారి విగ్రహాలు (ఉత్సవర్లు) పురాతనంగా కనిపిస్తున్నాయి. మహంతుల కాలంలో అనగా 1902వ సంవత్సరంలో మూల మూర్తులను తయారుచేసి ప్రతిష్ఠించారని చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఆ తరువాత సుందరరాజస్వామివారికి అనేక ఉత్సవాలు జరిగాయి. స్వామివారిని జ్యేష్ఠమాసంలో శతభిష నక్షత్రం నాడు తిరుచానూరుకు తీసుకొచ్చినందున ఆ రోజు నుండి ఉత్తరాభాద్ర నక్షత్రం నాటికి ముగిసేలా అవతార మహోత్సవాలను టీటీడీ వైభవంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శ్రీ హరింద్రనాథ్, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీ రమేష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి విద్యార్థికి 22వ ర్యాంకు



**శ్రీకాళహస్తి :పెన్ పవర్ ప్రతినిధి జూన్ 17 :** శ్రీకాళహస్తికి చెందిన తొట్టంబేటి ఆనంద్, కళ్యాణి కుమారుడు హర్షిత్ NEET-2025లో 720 మార్కులకు 609 మార్కులతో ఆల్ ఇండియా స్థాయిలో 876, లోకల్ కేటగిరిలో 22వ ర్యాంకు సాధించాడు. అతడిని డీఎస్పీ నరసింహమూర్తి అభినందించారు. న్యూఢిల్లీ ఎయిమ్స్ సీటు సాధించడం హర్షణీయమన్నారు. శ్రీకాళహస్తికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## కట్టడి చేయకుంటే కష్టమే



**శ్రీకాళహస్తి: పెన్ పవర్ ప్రతినిధి జూన్ 17 :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణలు కట్టుదిట్టంగా అమలు చేయకుంటే రాబోయే రోజుల్లో పరిస్థితి ఆగమ్య గోచరంగా మారకతప్పదనే విషయాన్ని అధికారులు గ్రహించాలి. సంస్కరణలు అయితే ప్రవేశ పెడుతున్నారు. కానీ అవి ఎంత వరకు అమలు జరుగుతున్నాయనే దిశగా పరిశీలనలు జరగటం లేదు. అంతేకాక అభిషేకాలకు అనుమతిస్తున్న భక్తుల సంఖ్య కూడా అధికంగా ఉంటుంది. ఒక్కొక్క కాలంలో అభిషేకాలకు 10 టిక్కెట్లు జారి చేస్తే భక్తులు ప్రశాతంగా దర్శనం చేసుకుంటారు. 50 మందిని అనుమతిస్తే అభిషేకానికి రూ.1000, మహాన్యాసం టిక్కెట్లు రూ.1500 లుచెల్లించిన భక్తులకు సామాన్యభక్తుల కన్నా దారుణంగా రెప్పపాటు దర్శనంతో సరిపెట్టుకొని అసంతృప్తితో వెనుదిరుగుతున్నారు. సోమవారం ఉదయం మూడు కాలాల అభిషేకాలకు 160 మందిని అనుమతించారు. మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకానికి 38 మందిని అనుమతించారు. అంటే ఒక్కొక్క టిక్కెట్టుకు ఎంత మందిని అనుమతిస్తున్నారో పరిశీలించుకోవాలి. అభిషేకాలు చేయించుకునే వారు 'సంకల్పంతో సరిపెట్టుకునే వరిస్థితి ఏర్పడింది. స్వామి అమ్మవార్ల మూలవిరాట్టు దర్శనం కన్నా సంకల్పంకే పరిమితమౌతున్నారు.

## గంగమ్మకు సారె అందజేత



**శ్రీకాళహస్తి: పెన్ పవర్ ప్రతినిధి జూన్ 17 :** శ్రీకాళహస్తి పానగల్ గంగమ్మ జాతర జరుగుతోంది. ఇందులో భాగంగా అమ్మవారికి శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం తరఫున ఆలయ అధికారులు మంగళవారం పసుపు, కుంకుమ, గాజులు, పసుపు దారం, చీరతో కూడిన సారె సమర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తల్లి బొజ్జల బృందమ్మ, టీడీపీ నాయకులు రంగినేని చెంచయ్య నాయుడు, విజయ్ కుమార్, కంటా రమేష్, సత్రవాడ ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఆస్పత్రులలో సేవలు మరింత మెరుగుపరచాలి



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 17 :** ఆస్పత్రులలో సేవలు మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, సిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రులు, ప్రైవేట్ నెట్వర్క్ ఆస్పత్రుల డాక్టర్లు, వైద్య మిత్రులు, తదితరులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మీరు ఆస్పత్రిలో చేరినప్పటి నుంచి డిస్చార్జ్ అయ్యేవరకు వైద్యమిత్ర సహాయ సహకారాలు మీకు సంతృప్తికరంగా ఉన్నాయా, మీరు ఆస్పత్రిలో చేరినప్పటి నుంచి డిస్చార్జ్ అయ్యేవరకు ఎవరైనా మీ వద్ద నుండి డబ్బులు అడిగారా?, మీకు డా.ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద ఆస్పత్రి నందు చేరేటప్పుడు అడ్మిషన్ సాఫీగా జరిగిందా, లేదా, ఆస్పత్రిలో చేరినప్పటి నుంచి డిస్చార్జ్ అయ్యేవరకు ఆసుపత్రి వారి సేవలు మీరు సంతృప్తి చెందారా అనే అంశాల గురించి ప్రభుత్వం ద్వారా వచ్చిన ఫీడ్బ్యాక్ పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, సిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రులు, ప్రైవేట్ నెట్వర్క్ ఆసుపత్రులలో అందిస్తున్న సేవలు మరింత మెరుగుపరచాలన్నారు. ఆయా ఆసుపత్రులలో అందిస్తున్న సేవలలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు వచ్చినా కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడమన్నారు. జిల్లాలోని ఆసుపత్రులలో ఉదయం ఒక ఆసుపత్రిని, మధ్యాహ్నము ఒక ఆసుపత్రిని పని దినాలలో రోజు రెండు ఆసుపత్రులను తనిఖీ చేయాలని డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ ని, డిసిహెచ్ఎస్ లను ఆదేశించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ నుంచి పలు రకాల రిపోర్ట్స్ వస్తున్నాయని, వాటిల్లో సేవలందించడంలో మరింత ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రైవేట్ ఆస్పత్రులను తనిఖీ చేసి డాక్టర్లకు ఈ విషయం తెలియజేయాలని, దీని ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించేందుకు వీలవుతుందన్నారు. మళ్లీ నెల రోజుల తర్వాత రిపోర్ట్ రావడం జరుగుతుందని, ఆ సమయానికి పరిస్థితిలో మార్పు రావాలన్నారు. పరిస్థితిలో మార్పు రాకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, డా.ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా క్రమశిక్షణ కమిటీ మెంబర్ డా.లక్ష్మణ్ ప్రసాద్, ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, సిహెచ్సిలు, ఏరియా ఆసుపత్రులు, ప్రైవేట్ నెట్వర్క్ ఆస్పత్రుల డాక్టర్లు, వైద్య మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## గంటావూరు కాలనీలో అనుమానాస్పద స్థితిలో మహిళ ఆత్మహత్య



**పలమనేరు జూన్ 17,(పెన్ పవర్) :** పలమనేరు పట్టణ పరిధిలోని గంటాఊరు ఇంది రమ్మ కాలనీలో అనుమానాస్పద స్థితిలో ఓమహిళ ఆత్మహత్యకు పాల్పడింది.స్థానికుల కధనం మేరకు వివరాలిలా.. మంగళవారం గంటాఊరు ఇందిరమ్మ కాలనీలో విన్సి ప్రియా అనే మహిళ మృతి చెందినట్లు సమాచారం.108 సిబ్బంది ఘటన ప్రాంతానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీన పరచుకొని పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఆదేశాల మేరకు విన్సీ ప్రియ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, విన్సి ప్రియా ఆత్మహత్య చేసుకుందా లేదా మరింకేదైనా కారణం ఉందా అన్న కోణంలో విచారిస్తున్నామని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.దీనిపై పూర్తి వివరాలు పోలీసుల విచారణ లో తెలియాల్సి ఉంది.

## ప్రభుత్వ పథకాలు, ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 17 :** జిల్లాలో వివిధ ప్రభుత్వ పథకాలు, ప్రాధాన్యత కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళ వారం సాయంత్రం అనంతపురం నగరం లోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి పంచాయతీ సెక్టార్ మరియు తల్లికి వందనం పథకం, అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగాంధ్ర కార్యక్రమం, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు, స్వచ్ఛ ఆంధ్ర, తదితర అంశాలపై వివిధ శాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఆయా శాఖల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), పెన్షన్స్, అన్న క్యాంటీన్లు, ఫర్టిలైజర్స్, సీడ్స్, రెవెన్యూ సేవలు, ఆస్పత్రి సేవలు, మున్సిపల్ సేవలు, బియ్యం పంపిణీ, దీపం2 పథకం, ఏపీఎస్ఆర్టీసీ సేవలు, పంచాయతీ సేవలు, ఎలక్ట్రిసిటీ, ఇసుక, తదితర ప్రభుత్వ పథకాలు, ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై ఆయా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాస్థాయిలో లోతుగా దిగి ఎటువంటి సమస్యలు లేకుండా పథకాలు, కార్యక్రమాలను అమలు చేయాలని, ఇందుకు సంబంధించిన నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. ఈ విషయమై జిల్లాలోని నియోజకవర్గ ప్రత్యేక అధికారులు శ్రద్ధ పెట్టి పని చేయాలన్నారు. జిల్లాలో పింఛన్ల పంపిణీలో నియోజకవర్గ ప్రత్యేక అధికారుల స్వయంగా పాల్గొనాలన్నారు. అన్నాక్యాంటీన్లను నెలకి ఒకటి చొప్పున తనిఖీ చేయాలని, అక్కడే భోజనం చేయాలన్నారు. జిల్లాలో ఫర్టిలైజర్స్, సీడ్స్ పంపిణీకి సంబంధించి రైతు సేవ కేంద్రాలను నెలకొకసారి తనిఖీ చేయాలని, రెవెన్యూ సేవలకు సంబంధించి వారానికి ఒకసారి ఒక పిజిఆర్ఎస్ సమస్యను నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్వయంగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఆసుపత్రి సేవలకు సంబంధించి నెలకు 1 పీహెచ్సీ, సిహెచ్సి, ఏరియా ఆసుపత్రులను, అర్బన్ ఆసుపత్రులను తనిఖీ చేయాలని సూచించారు. మున్సిపల్ సేవలకు సంబంధించి కమిషనర్ తో కలిసి నెలకు ఒకసారి తనిఖీ చేసి సూపర్వైజ్ చేయాలని, రేషన్ పంపిణీలో నెలకు ఒకసారి వ్యక్తిగతంగా హాజరు కావాలన్నారు. దీపం2 పథకం కింద ఏజెన్సీని, ఏపీఎస్ఆర్టీసీ బస్సును, పంచాయతీల పరిధిలోని సచివాలయాన్ని నెలకు ఒకసారి తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎలక్ట్రిసిటీ కి సంబంధించి పిజిఆర్ఎస్ అర్జీదారుని సమస్యను నెలకు ఒకటి పరిష్కారం చేసేలా చూడాలన్నారు. పిజిఆర్ఎస్ సిటిజన్ ఫీడ్బ్యాక్ పెండింగ్ ను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడం జరుగుతోందని, కొంతమందికి ఈ పథకం కింద డబ్బులు రావడం ఇబ్బందిగా ఉందని, మదర్ ఈ కేవైసీ పెండింగ్ పూర్తి చేయాలన్నారు. అర్హత గల వారికి లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 21వ తేదీన పండుగ వాతావరణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించాలని, ఇందుకోసం పాఠశాలలు, కళాశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలల్లో, పాలిటెక్నిక్, ఐటిసి కళాశాలలు, యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కళాశాలల్లో వెన్యూ నమోదు చేపట్టాలన్నారు. లీప్ యాప్ లో యోగాడే రిజిస్ట్రేషన్స్ చేయాలని, రిజిస్ట్రేషన్స్ 100 శాతం పూర్తి చేయాలని, అనుకున్న విధంగా రికార్డు సృష్టించేలా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చేవారి కోసం అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, తాగునీరు సరఫరా చేయాలన్నారు. ఇంటింటి వెరిఫికేషన్ వెంటనే పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో రోజుకు ఒక మండలంలోని ఒక సచివాలయ పరిధిలో వెళ్లి క్షేత్రస్థాయిలో తిరగాలని, అక్కడ స్వచ్ఛ ఆంధ్ర పనులు జరగకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, వచ్చే సోమవారం నుంచి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టాలని డిపిఓని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర అమలుపై దృష్టి పెట్టాలన్నారు.

## కూటమి వెన్నుపోటుపై పుస్తకావిష్కరణ జగన్ అంటే నమ్మకం - చంద్రబాబు అంటే అబద్ధం..



**పెళ్లకూరు :పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 17 :** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం చిల్లకూరు వైఎస్ ఆర్సిపి కార్యాలయం నందు మంగళవారం వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. కామిరెడ్డి మాట్లాడుతూ అమలకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీ ప్రజలను వెన్నుపోటు పొడిచి ఏడాది పూర్తయింది అన్నారు. కూటమి ప్రభుత్వ ఏడాదిపాలన వైఫల్యాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూపొందించిన వెన్నుపోటు పుస్తకాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు. 2019 ఎన్నికల్లో తమ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి జగన్ అంటే నమ్మకం అనే భరోసా కలిగించారని తెలియజేశారు. సూపర్ సిక్స్ పథకాల్లో పింఛన్ పంపిణీ తప్ప ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయలేని చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఐదేళ్ల తమ పాలనలో రాజకీయాలకు అతీతంగా అవినీతికి చోటు లేకుండా వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ 2.81 కోట్ల రూపాయలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించారని తెలియజేశారు. ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ ప్రజల సమస్యలపై గళం ఎత్తుతున్న వైసిపి నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్న మేమంతా ప్రజల పక్షంగానే పనిచేస్తామని తెలియజేశారు. ఏడాది కూటమి పాలన విధ్వంశాలను ప్రజలకు తెలియజేయడం కోసం వెన్నుపోటు పుస్తకాన్ని విడుదల చేశామని తెలియజేశారు. రాష్ట్రంలో రెడ్బుక్ రాజ్యాంగం నడుస్తుంది అన్నారు. రాష్ట్ర ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అందించిన బంగారు భవిష్యత్తును గుర్తు చేసుకుంటున్నారని తెలియజేశారు. అంతేకాదు రైతులకు గిట్టుబాటు ధర లేక ఎవరిని అడగాలి ఏ విధంగా వారికి సహాయం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితిలో ఉంటే మరోపక్క సూపర్ సూపర్ సిక్స్ పథకాలలో జగన్మోహన్ రెడ్డి ఒత్తిడి వల్లే ఈరోజు తల్లికి వందనం ప్రజల దగ్గరికి వచ్చిందని లేదంటే ఇంకొంత కాలం మరుగున పడేదని తెలియజేశారు.

## మామిడి రైతులను ప్రభుత్వం గిట్టుబాటు ధరతో ఆదుకుంటుంది : జిల్లా ఇంచార్జ్ కలెక్టర్



**చిత్తూరు, పెన్ పవర్ జూన్ 17 :** చిత్తూరు జిల్లాలో మామిడి రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని, అపోహలను నమ్మి ఆందోళన చెందవద్దని జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ జి. విద్యాదరి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరం లో జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ తోతాపూరి మామిడి కాయల కొనుగోలు ప్రక్రియ పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 98 వేల ఎకరాలలో దాదాపు 5 లక్షల మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడి పండిస్తున్నారన్నారని, పంట దిగుబడి క్రమంగా పెరుగుతున్నదన్నారు. జిల్లాలో 35 ప్రాసెసింగ్ యూనిట్ లు ఉండగా అందులో 27 పరిశ్రమలు మాత్రమే మామిడి పండ్ల ప్రాసెసింగ్ చేస్తున్నాయన్నారు. గుజ్జు పరిశ్రమల ద్వారా ప్రతి రోజూ దాదాపు 7 వేల మెట్రిక్ టన్నుల మామిడి ప్రాసెసింగ్ జరుగుతున్నదన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి మామిడి దిగుబడి అధిక మొత్తంలో ఉంటున్నదని, 2023 సం.లో సైతం అధిక దిగుబడి వచ్చిందని, ఆ సమయంలో గుజ్జు పరిశ్రమలు అధిక మొత్తంలో మామిడి పండ్ల ప్రాసెసింగ్ చేయడం జరిగిందని, అందులో దాదాపు 40 వేల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి ఇంకా పరిశ్రమల వద్ద మిగిలి ఉందని అన్నారు. ఈ కారణంగా ఈ సంవత్సరం గుజ్జు పరిశ్రమల నుండి డిమాండ్ తక్కువగా ఉందని, దీనితో మామిడి ధర తక్కువ పలుకుతున్నదన్నారు. మామిడి రైతులు నష్టపోకూడనే ఉద్దేశంతో తోతాపురి మామిడి కి.లో రూ.12/-గా ధర నిర్ణయిస్తూ జూన్ 6న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసిందని, ఇందులో గుజ్జు పరిశ్రమలు రూ.8/-లు చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.4/- మద్ధతు ధర ను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేస్తుందని తెలిపారు. 38 ర్యాంపులు, 2 మండీల వద్ద అమ్ముకునే రైతులకు కూడా ప్రభుత్వం రూ.4/- మద్ధతు ధర ను అందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడానికి జిల్లాలో కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం జరిగిందన్నారు. మామిడి కాయల కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించడానికి ప్రతి ప్రాసెసింగ్ యూనిట్, మండీలు, ర్యాంప్ వద్ద హార్టీకల్చర్, అగ్రి కల్చర్ అసిస్టెంట్ మరియు ఒక వి ఆర్ ఓ తో కూడిన రెండు బృందాలను ఏర్పాటు చేశామని, ఒక బృందం ఉదయం 8 గం. ల నుండి మ.2 గం.ల వరకు, మరొక బృందం మ. 2 గం. ల నుండి రాత్రి 8 గం. ల వరకు తోతాపురి మామిడి రైతుల వివరాలు, వారి ఆధార్, బ్యాంక్ అకౌంటుల వివరాలు, తదితరాలను సేకరించి పంపుతారని, రైతులకు సబ్సిడీ కొరకు ఈ వివరాలను ప్రభుత్వానికి నివేదించడం జరుగుతుందన్నారు. ప్రతి మండలాలకు మండల స్థాయి ఇంచార్జ్ లను నియమించడం జరిగిందని, ప్రాసెసింగ్ యూనిట్ లు ఎక్కువగా ఉన్న పూతలపట్టు, తవణంపల్లి, గుడిపాల మండలాలకు జిల్లా స్థాయి అధికారులను ఇంచార్జ్ లుగా నియమించి పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఈ ప్రక్రియను జిల్లా స్థాయిలో పర్యవేక్షించడం జరుగుతుందని, జిల్లా సచివాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, మూడు షిఫ్ట్ లలో సిబ్బంది పని చేస్తారన్నారు. జిల్లాలోని మామిడి రైతులకు ఎలాంటి సందేహాలు ఉన్నా08572-242777, 9491077325 హెల్ప్ లైన్ కు సంప్రదించాలని కోరారు. మార్కెటింగ్ శాఖ ఏ డి, లీగల్ మెట్రాలజీ మరియు డి టి ల ద్వారా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి ర్యాంప్ లు, మండీల వద్ద మామిడి కొనుగోలు ధరలను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రాసెసింగ్ యూనిట్లు జూన్ 7 నుండి గుజ్జు తయారీ ప్రారంభించాయని, అప్పటి నుండి రైతులు, కొనుగోలుదారులు, ప్రాసెసింగ్ యూనిట్ ల తో జిల్లా యంత్రాంగం అండగా నిలుస్తున్నదన్నారు. తోతాపూరి మామిడి కొనుగోలు కు సంబంధించి రైతులు ఆందోళనకు గురి కావడం జరుగుతున్నదని, మామిడి ధరను క్రమంగా రూ.6/- కు తగ్గకుండా చూస్తున్నామని, రైతులు గుర్తించాలన్నారు. రైతులు తొందరపడి పక్వానికి పక్వానికి రాని మామిడికాయలు కోసి తీసుకురావడం వల్ల అది పండు మారడానికి ఎక్కువ రోజులు సమయం తీసుకుని ఫలితంగా నాణ్యత తగ్గిపోవడమే కాకుండా ఎక్కువ ప్రాసెసింగ్ చేయడానికి ఉండదు. రైతులు పక్వానికి వచ్చిన కాయలను కోసి ఫ్యాక్టరీలకు తరలించాలి ఫ్యాక్టరీల వద్ద ఆలస్యం అవుతున్నప్పుడు దయచేసి కాయలు కోతలు కొంతమేరకు ఆలస్యం చేయాలి లేనట్లయితే కాయలు కోసి ఫ్యాక్టరీ ముందు రెండు రోజులు మూడు రోజులు నిలపడం వల్ల కాయల నాణ్యత చెడు పోతుంది. పండు బారుతాయి. ఏ వారం ఎంత కాపు వస్తుంది, జూన్ మాసం, జూలై మాసం, ఆగస్టు మొదటి వారం లోపల మామిడికాయలు నాణ్యతగా ఉంటాయని తెలిపారు గత ఎనిమిది రోజుల నుంచి తోతాపూరి మామిడికాయలు 38 వేల టన్నులు ఫ్యాక్టరీలకు సరఫరా చేయడం జరిగింది. ప్రతి రైతు పండించిన చివరి మామిడికాయ వరకు, ఆగస్టు సీజన్ వరకు సబ్సిడీ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. రైతులు వెంటవెంటనే కాయలు కోసి ఫ్యాక్టరీలకు తరలించడం కాకుండా అందరూ రైతులకు అవకాశం వచ్చేలా సహకరించాలని మామిడి రైతులకు జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## మార్పులతో నగర రూపురేఖలు మార్చాలి

- నగరపాలక అధికారులతో మంత్రి టీజీ భరత్ - ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాలపై సమీక్ష
- అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి - బ్యానర్లు, పోస్టర్లు అతికించడం మానుకోకపోతే కేసులు




**కర్నూలు పెన్ పవర్ జూన్ 17 :** నగర రూపురేఖలు మార్చేందుకు అవసరమైన మార్పులు చేపట్టి, కర్నూలును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్, నగరపాలక అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించారు. ముందుగా గుత్తేదారులతో మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, లెస్‌లకు 5% కంటే ఎక్కువ పోవద్దని సూచించారు. 5% కంటే ఎక్కువ లెస్‌లకు టెండర్ వేసిన పనులపై, క్వాలిటీ కంట్రోల్ బోర్డు ద్వారా నాణ్యత ప్రమాణాలు తనిఖీలు చేశాకే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా పనులు దక్కించుకుని



ప్రారంభించకుండా జాప్యం చేస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మంత్రి హెచ్చరించారు. అనంతరం పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో, ప్లానింగ్ కార్యదర్శులతో మాట్లాడారు. నగరాన్ని సుందరంగా, అందంగా ఉండాలంటే పట్టణ ప్రణాళిక సిబ్బంది పర్యవేక్షణ చాలా కీలకమైనదన్నారు. ఆక్రమణలు ఉపేక్షించొద్దని, దీనిపై పైస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వెండర్స్ జోన్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, బహిరంగ ప్రదేశాల రహదారులపై తోపుడు బండ్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి వ్యాపారులు ఎంతమంది ఉన్నారో, అనుమతులు ఎంత మంది తీసుకున్నారో వంటి వివరాలను వారంలోగా తనకు అందజేయాలని ఆదేశించారు.

ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువ ఉన్న ప్రదేశాల్లో రహదారుల ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆలస్యం చేయొద్దని స్పష్టం చేశారు. రహదారులపై, కూడళ్లపై బ్యానర్లు, పోస్టర్లు అతికించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత వ్యక్తులు జరిమానాతో వినకపోతే, కేసులు నమోదు చేసేందుకు వెనకాడొద్దని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించే ఆక్రమణలు తక్షణమే తొలగించాలని, ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు అన్వేషించి వెండర్ జోన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాంతాలు సుందరంగా తీర్చిదిద్దేందుకు, క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది ప్రణాళిక రూపొందించాలని, అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, పారిశుధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, కార్పొరేటర్ పరమేష్, డిఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

## చట్ట ప్రకారం జీఎస్టీ సజావుగా చెల్లించేలా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలి : జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా



**కర్నూలు, పెన్ పవర్ జూన్ 17:** చట్ట ప్రకారం జీఎస్టీ సజావుగా చెల్లించేలా ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ లోని క్యాంప్ కార్యాల యంలో జీఎస్టీ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి పన్ను చెల్లింపు దారులు సక్రమంగా జీఎస్టీ చెల్లించేలా కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ కు సహకరిం చాలని అధికారులను ఆదేశించారు.. రిజిస్టర్ చేసుకోకుండా వ్యాపారాలు చేసేవారు, కాంట్రాక్టర్లను రిజిస్ట్రేషన్ చేయించి జిఎస్టి పన్ను చెల్లించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిఎస్టి చట్ట ప్రకారం డిఫాల్టర్ల ప్రాపర్టీస్ ను గుర్తించి, రికవరీ చేయించడంలో రెవిన్యూ శాఖ అధికారులు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ల కు తగిన సహకారం అందజేయాలని ఆదేశించారు. అలాగే నకిలీ డాక్యుమెంట్లతో అక్రమ రవాణా చేసే వారి విష యంలో మైనింగ్ శాఖ, రవాణా శాఖ అధికారులు కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్‌తో సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇంజనీ రింగ్ శాఖలు ఆయా శాఖలకు సంబంధిం చిన కాంట్రాక్టర్లు జిఎస్టి పన్ను సక్రమంగా చెల్లించేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రైవేట్ సంస్థలు, ఔట్సోర్సింగ్, ఇతర ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యోగులు ప్రొఫెషనల్ టాక్స్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖలకు సంబంధించి జీఎస్టీ పన్ను చెల్లింపుపై సంపూర్ణ అవగాహన కోసం సంబంధిత శాఖల అధికారులతో ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ కమర్షియల్ ట్యాక్స్ అధికారులను ఆదేశించారు. ప్రతి నెల సమన్వయ సమావేశాన్ని నిర్వహిస్తా మని, ఆ లోపు ఆయా ప్రభుత్వ శాఖలు ఎందుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కమర్షియల్ ట్యాక్స్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ సుధాకర్ రావు, డిప్యూటీ కమిషనర్ సురేష్, ఇంచార్జి డిఆర్ఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పిడి చిరంజీవి, డ్వామా పిడి వెంకటరమణయ్య, పత్తికొండ ఆర్డీఓ భరత్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, డీపీఓ భాస్కర్ పాల్గొన్నారు.

## మానవడు ప్రకృతికి యజమాని కాదు.. ధర్మకర్త మాత్రమే..

దాన్ని సంరక్షిస్తే... అది మనల్ని సంరక్షిస్తుంది
ప్రపంచ ఏడారి నివారణ దినోత్సవంలో వక్తలు.. ఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో సదస్సు








**అనంతపురం, పెన్ పవర్ జూన్ 17 :** 'మానవుడు ప్రకృతికి యజమాని కాదు... ధర్మకర్త మాత్రమే' అని వక్తలు పేర్కొన్నారు. ఎఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని పంగల్ రోడ్డు వద్దనున్న ఆర్డీటీ ఇన్క్లూజీవ్ హైస్కూల్ ఆవరణంలో 'ప్రపంచ కరువు, ఏడారి నివారణ దినోత్సవం' మంగళవారం జరిగింది. ప్రకృతి సంరక్షణ, ఏడారి నివారణ కార్యక్రమాల సంబంధించి పొటో ఎగ్జిబిషన్‌ను ఈ సందర్భంగా ఏర్పాటు





చేశారు. పెద్దఎత్తున రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొని తిలకించారు. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టరు వైవి.మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రకృతికి మానవుడు యజమాని కాదని..ధర్మవ కర్తయేనని పేర్కొన్నారు. ప్రకృతిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందన్నారు. ప్రకృతిలో అసమతుల్యత ఏర్పడటం ద్వారా నేడు అనేక విపరిణామాలను ఎదుర్కొకావాల్సి వస్తోందన్నారు. వాతావరణంలో మార్పులు, ఆహార కాలుష్యం వలన ఏర్పడుతున్న అనారోగ్య సమస్యలు అనేకమున్నాయన్నారు. ఈ సమస్యలను ప్రకృతి వ్యవసాయం ద్వారా చాలా వరకు ఎదుర్కొనేందుకు వీలుందన్నారు. ఆ దిశగానే ఎఎఫ్ ఎకాలజీ పనిచేస్తోందని వివరించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మాలోల మాట్లాడుతూ కోవిడ్ సమయం నుంచి ప్రజల ఆరోగ్యాల పట్ల అప్రమత్తత పెరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటల సాగుపై ఆసక్తి పెరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఇచ్చిన సందేశాన్ని ఆయన చదవి వినిపించారు. వాతావరణ మార్పులు, ఏడారి నివారణ కింద ఎఎఫ్ ఎకాలజీ చేస్తున్న కృషిని అభినందించారు. వారికి మద్దతు ఉంటుందని ఈ సందేశంలో తెలియజేశారు. వ్యవసాయ పరిశోధాన సంస్థ ప్రిన్సిపాల్ సైంటిస్టు విజయ శంకర్ బాబు మాట్లాడుతూ హరిత విప్లవం తరువాత దిగుబడులు పెంచే క్రమంలో పెద్దఎత్తున రసాయనాల వాడకం పెరిగిందన్నారు. తద్వారా భూమి, నీరు కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యాలపై ప్రభావం పడుతోందన్నారు. కరువు అన్నది తక్కువ వర్షపాతం నమోదవడమే కాదు... భూసారాన్ని కూడా దెబ్బతీస్తుందన్నారు. రైతు సాధికార సంస్థ ఛీఫ్ టెక్నాలజీ ఆఫీసరు లక్ష్మానాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకతను రైతులకు తెలియజేయడం జరుగుతోందన్నారు. సీజన్‌కు ముందే లోత్కెన దుక్కులు చేసుకోవడం ఎటిఎం లాంటివన్నారు. పడిన వర్షాన్ని భూమిలో ఇంకి భూసారాన్ని కాపాడటానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నీరు, మట్టి, కొండలను కాపాడటం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడగలమని ఎఫ్ఇఎస్ హెడ్ భక్తర్ వలి తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ డైరెక్టరు భానుజ, జిల్లా ఉద్యానవన అధికారి సుబ్రమణ్యం, ఎఆర్ఎస్ సైంటిస్టు మాధవీలత, రైతులు భాస్కర్‌రెడ్డి, నాగరాజు, చందోల్ కుమార్, మునెమ్మ, మహాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన ఆరోగ్యం యోగాతో సాధ్యం : జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్




**అనంతపురం, పెన్ పవర్ జూన్ 17 :** అనంతపురం జిల్లా విద్యుత్ శాఖ ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం యోగాంధ్ర కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ మరియు వాణిజ్య పన్నుల శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్ మాట్లాడుతూ మెరుగైన ఆరోగ్యం యోగాతో సాధ్యమని పేర్కొన్నారు. ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగ చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ మరియు యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డా.ఈబి.దేవి, విద్యుత్ శాఖ డైరెక్టర్ టెక్నికల్ గురవయ్య ,వాణిజ్య పన్నుల స్టేట్ జిఎస్టి జాయింట్ కమిషనర్ శేషాద్రి, డిప్యూటీ కమిషనర్ మురళి మనోహర్ రావు, ఏసిలు నరసింహులు, సోనియా తార, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ బియన్ సుబ్బన్న, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్, డెమో త్యాగరాజ్ ,డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, వివేకానంద యోగ కేంద్రము రాజశేఖర్ రెడ్డి, మారుతి ప్రసాద్, నవోమి, తదితరులు పాల్గొని యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. సమాజంలో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి నిత్య జీవితంలో యోగ ఒక భాగం చేయాలన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, జిల్లాలో యోగా కార్యక్రమము విజయవంతంగా జరగడానికి మార్గదర్శం చేస్తున్న జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్ వి.ఐఏఎస్, ఈ రోజు యోగ జరగడానికి సహకరించిన విద్యుత్ శాఖ అధికారికి, వాణిజ్య పన్నుల శాఖ అధికారికి ధన్యవాదాలు తెలిపారు.